ఆంధ్రజ్యోతి

# విద్యా బోధనతో పాటు ఉద్యోగ కల్పనకు కృషి

- ఎస్వీఐటీ జాబ్‌మేళాకు అనూహ్య స్పందన
- 3వేల మంది విద్యార్థుల హాజరు

హంపాపురం(రాప్తాడు), ఫిబ్రవరి 24 : కళాశాల విద్యార్థులకు విద్యాబోధనతో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల(ఎస్వీఐటీ) చైర్మన్ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. హంపాపురం సమీపానగల ఎస్వీఐటీలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. బెంగళూరు జైన్ యూనివర్సిటీకి చెందిన 22 కంపెనీల ప్రతినిధులు ఉద్యోగ మేళా నిర్వహించారు. దీనికి పలు కళాశాలల నుంచి సుమారు 3వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులందరికీ ఉద్యోగావకాశాలు కల్పించి వారికి చేయూతనందిస్తామన్నారు. జిల్లాలో ఏ కళాశాలలో లేని విధంగా ఎస్వీఐటీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఏడాదీ అనేక సార్లు పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో ఉద్యోగ మేళాలు నిర్వహించి అర్హులైన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఇంటర్వ్యూలు, రాత పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సందీప్, జయ ప్రకాష్, వైస్ చైర్మన్ చక్రధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సూర్యశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసనాయక్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న చైర్మన్ సోమశేఖర్‌రెడ్డి